Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 12 శనివారం, ఏప్రిల్ 2025 సంపుటి :2 సంచిక: 198 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-






## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ

– ఇందుకు అనుగుణంగా డిపిఆర్ సిద్ధం చేయాలి

– అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు– అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.),రాయదుర్గం–కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్– చాంద్రాయణ గుట్ట (7.5 కి.మీ.), మియాపూర్–పటాన్చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్–హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు– రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసిందిభవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్ఖాన్పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ– డెవెలప్మెంట్అథారిటీని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.



## అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

సిపిఎం మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

బహుజనుల సాధికారతకు ప్రతీకగా ఫూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు సాధనకై అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అడ్డంకి తొలగిపోయిందని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అందువల్ల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదించాలన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు–కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు– చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు– చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



### పూలే జయంతి సందర్భంగా

# నివాళులు

అంబర్పేట విగ్రహం వద్ద సిఎం తదితరుల పుష్పాంజలి

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి

అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**



రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు.ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్–విజయవాడ గ్రీన్ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ– వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు– చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

–

2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం

– విపక్షాలది కుటుంబ రాజకీయం

వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం

– వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం

ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా

2

# అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం





## కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

– ఆర్థిక నేరానికి తెరలేపిన రేవంత్ ప్రభుత్వం – 400 ఎకరాలు పక్కాగా అటవీ భూములే – దానిపై రుణాలు ఎలా తెచ్చరో చెప్పాలి – దీనిపై సిబిఐ విచారణ జరగాల్సిందే – బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్



2



బాపూఘాట్లో గాంధీ సరోవర్ నిర్మాణం

మీరాలం ట్యాంక్పై బ్రిడ్జి నిర్మాణ పనులు

అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

2

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## కుట్రదారులను పట్టుకోవాల్సిందే !

2008 ముంబయి దాడుల కుట్రల వెనక ఎవరెవరు ఉన్నారన్నది బయటకు రావాల్సి ఉంది. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు భారత్ గట్టి ఆధారాలు సేకరించినా పాక్ తోసిపుచ్చింది. అయితే ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలబెట్టడంలో భారత్ విజయం సాధించింది. కసబ్ తదితరులను ఉరితీసాక కూడా పాక్ ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ప్రపంచ వేదికలపై భారత్ ఎండగడుతూనే ఉంది. ఇదే క్రమంలో పాక్‌కు కూడా గట్టిగా బుద్ధి చెప్పేలా చర్యలు తీసుకునేందుకు వెనకాడడం లేదు. గతంలో పాలకులు పాక్ పట్ల నిర్లిప్తంగా వ్యవహరించారు. ఎన్నిమార్లు అవకాశాలు వచ్చినా వదిలేశారు. అవే ఇప్పుడు మనకు శాపంగా మారాయి. పాక్‌తో యుద్ధం, బంగ్లాదేశ్ విముక్తి తదితర సందర్భాల్లో పాక్‌ను తుదముట్టించివుంటే ఇవాళ ఈ దుర్గతి పట్టేది కాదు. తాజాగా ఇప్పుడు తహవ్వుర్ రాణాను రప్పించడంలో భారత్ కృషి మరువలేనిది. ఇదే సందర్భంలో రాణా నుంచి వివరాలు సేకరిస్తే..ముంబై దాడుల వెనక ఉన్న పెద్ద తలకాయల పేర్లు బయటపడగలవు. అయితే రాణా అంత సులువుగా బయటపడతాడని అనుకోవడానికి లేదు. ఇకపోతే భారత్ పట్ల నరనరాన వ్యతిరేకతను నింపుకున్న రాణా ముంబై దాడుల కోసం ఎంతగా తెగించాడన్నది ప్రపంచ దేశాలతో పాటు పాక్‌కు కూడా అర్థం అయివుంటుంది. ముంబై దాడుల వెనక ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు స్కూల్ ఫ్రెండ్స్ మాస్టర్ మైండ్స్‌గా వ్యవహరించారు. 166 మంది ప్రాణాలు పొట్టన పెట్టుకొన్నారు. అమెరికా చట్టాల్లోని లొసుగుల్ని వాడుకొని భారత్‌కు దొరక్కుండా తప్పించుకోవాలని విశ్వప్రయత్నం చేశారు. చివరికి ఒకరిని జాతీయ దర్యాప్తు సంస్థ భారత్‌కు తీసుకొచ్చింది. మరొకరు అమెరికా జైల్లోనే ఇప్పటికీ ఉన్నాడు. వారిద్దరే తహవ్వుర్ రాణా, డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ. వీరిద్దరి వయస్సు 64 ఏళ్లు. వీరిని గుర్తించి ఇరికించడం లో ఎన్‌ఐఎ తీవ్రంగా కృషి చేసింది. వీరిద్దరూ పాక్‌లోని హసన్‌అబ్దుల్‌లోని సైనిక అకాడమీ అయిన క్యాడెట్ కాలేజ్ (సీసీహెచ్)లో చదువుకున్నప్పటి నుంచి మిత్రులు కావడం, తరవాత ఉగ్రవాదులు గా మారడం గమనించాలి. ఇక్కడ బోర్డింగ్ స్కూల్, కాలేజ్ నిర్వహిస్తున్నందున వీరిద్దరూ ఇక్కడ చేరారు. తరవాత మిత్రులుగా మారారు. 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటాయి. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వీటిలోకి ఎంపిక చేస్తారు. డేవిడ్ హెడ్లీ పాకిస్థానీ దౌత్యవేత్త, బ్రాడ్‌కాస్టర్ అయిన దావూద్ సయ్యద్ గిలానీ, ఓ అమెరికా జాతీయురాలికి పుట్టాడు. ఆ తర్వాత గిలానీ కుటుంబం పాక్‌కు వలస వెళ్లింది. అక్కడే హెడ్లీ సీసీహెచ్‌లో చేరాడు. ఇక తహవ్వుర్ రాణా 1961లో ఓ హైస్కూల్ ప్రిన్సిపల్ కుటుంబంలో జన్మించాడు. ఇతడూ సీసీహెచ్‌లోనే చేరాడు. అక్కడే తొలిసారి హెడ్లీ–రాణా మిత్రులుగా మారారు. అక్కడి నుంచే వారి ఉగ్రరచనలకు బీజం పడిందని చెప్పాలి. ఆ తర్వాత కాలంలో హెడ్లీ తల్లితో కలిసి అమెరికా లోని ఫిలడెల్ఫియాకు వెళ్లిపోయాడు. అక్కడ అతడు మాదక ద్రవ్యాల వ్యాపారం, కీలక సమాచారాన్ని ఏజెన్సీలకు విక్రయించేవాడు. పాక్‌లో లష్కరే, సైన్యానికి, ఇటు– అమెరికాలోని సీఐఏకు ఇన్ఫర్మేషన్ చేరవేసేవాడు. మరోవైపు రాణా పాక్ ఆర్మీ మెడికల్ కోర్‌లో కెప్టెన్ హోదాలో పని చేశాడు. 1997లో ఆర్మీని వదిలేసి.. భార్యతో కలిసి కెనడాకు వలసవెళ్లి 2001 నాటికి పౌరసత్వం సంపాదించాడు. టొరెంటోలో 'ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్ సర్వీస్' పేరిట ఓ సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత దాని కార్యాలయాలను చికాగో, న్యూయార్క్‌ల్లోను తెరిచాడు. ఈ కంపెనీ ముసుగులోనే అతడు ముంబయి దాడులకు కుట్రను అమలు చేశాడని బహిర్గతం అయ్యింది. 2006 నుంచి ముంబయి దాడులకు కుట్ర రచన మొదలైంది. ఇవన్నీ కూడా ఎన్‌ఐఎ సేకరించగలిగింది. అదే ఏడాది హెడ్లీ తొలిసారి ముంబయిని సందర్శించాడు. అప్పుడు మెస్సర్స్ ఇమిగ్రేషన్ లా సెంటర్ పేరిట ఓ కార్యాలయం ఏర్పాటుకు ఆర్‌బీఐకు పత్రాలు సమర్పించాడు. వీటిపై రేమాండ్ జోసఫ్ శాండర్స్ అనే వ్యక్తి సంతకాలున్నాయి. ఇది రాణాకు చెందిన ఫస్ట్ వరల్డ్ ఇమిగ్రేషన్‌కు అనుబంధంగా పనిచేసింది. ఇందుకోసం టార్డియో ఏసీ మార్కెట్‌లో ఆఫీస్ స్పేస్ తీసుకొన్నాడు. భారత్ వచ్చినప్పుడు దానిని స్థావరంగా వాడుకొన్నాడు. మొత్తం ముంబయిలో ఎనిమిది సార్లు పర్యటించి రెక్కీలు నిర్వహించాడని ఎన్‌ఐఎ పసిగట్టింది. దాడులకు రెండు వారాల ముందు రాణా స్వయంగా భారత్‌కు వచ్చాడు. అతడు ఫైవ్‌స్టార్ హోటల్ పొవాయ్‌లో దాదాపు 10 రోజుల పాటు తిష్ఠ వేసి కుట్రలు పన్నాడు. డేవిడ్ హెడ్లీకి అవసరమైన వీసాను రాణానే ఇప్పించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వెల్లడించింది. ఇందుకోసం అతడి పేరు, తండ్రి వివరాలను తప్పుగా చూపించారు. ముంబయిలో తన ఎనిమిది రెక్కీల సందర్భంగా హెడ్లీ నిరంతరం రాణాతో టచ్‌లో ఉన్నాడు. ఇందుకోసం 231 ఫోన్‌కాల్స్ చేశాడని ఎన్‌ఐఎ గుర్తించింది. అతడు చేసిన సాయానికి ప్రతిగా..పాక్ ఐఎస్‌ఐ అధికారులతో మాట్లాడి ఓ డీల్ కుదిర్చాడు. రాణా పాకిస్థాన్‌ను సందర్శించడానికి వీలుగా అతడికి మేజర్ ఇక్బాల్‌ను పరిచయం చేశాడు. దీంతో ఆ మేజర్ రాణాతో మాట్లాడినట్లు తేలింది. భారత్‌లో ఉన్నప్పుడు నేరుగా పాక్‌కు కాల్స్ చేయొద్దని హెడ్లీకి స్పష్టమైన ఆదేశాలున్నాయి. ముంబయి దాడుల తర్వాత కూడా హెడ్లీ–రాణా టచ్‌లో ఉన్నారు. ఇక విజయ వంతంగా ముంబయిలో మారణహోమం సృష్టించినందుకు ఉగ్రవాది లష్కరే సాజిద్‌ను రాణా అభినందిం చాడు. ఈ దాడిలో మరణించిన ఉగ్రవాదులకు పాక్ అత్యున్నత పురస్కారం నిషాన్ ఈ హైదర్ ఇవ్వాలని హెడ్లీ వద్ద రాణా వ్యాఖ్యానించాడు. భారతీయులకు అలా జరగాల్సిందేనని కూడా వ్యాఖ్యానించాడు. 2009 అక్టోబర్ 3న చికాగో అంతర్జాతీయ విమానాశ్రయంలో హెడ్లీని ఎఫ్‌బీఐ అరెస్టు చేయడంతో ఇద్దరి స్నేహం ముగిసింది. అతడు సీఐఏకు పని చేస్తున్నా.. తరచూ పాక్‌కు వెళ్లి రావడంపై అమెరికా నిఘా సంస్థ కన్నేసింది. డెన్మార్క్‌లోని కోపన్‌హెగన్‌లో ఉగ్రదాడికి కుట్ర పన్నుతున్నట్లు అతడిపై అనుమానాలు ఉన్నాయి. అప్పటికే హెడ్లీని తమకు అప్పగించాలని భారత్ అమెరికాను కోరుతోంది. ఆ తర్వాత కొన్ని నెలలకే రాణాను కూడా డెన్మార్క్ కుట్ర కేసులో అరెస్టు చేశారు. ఈ నేరం నిరూపితమైనా.. భారత్‌లో ముంబై దాడుల కుట్ర అభియోగాలు మాత్రం వీగిపోయాయి. ఈ విచారణ సందర్భంగా తనను హెడ్లీ ఇందులోకి లాగాడని రాణా చెప్పాడు. డెన్మార్క్ కుట్ర కేసులో రాణాకు వ్యతిరేకంగా హెడ్లీ కూడా సాక్ష్యం చెప్పడంతో ఈ కేసులో రాణాకు 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. అతడు 2020 కొవిడ్ సమయంలో విడుదలయ్యాడు. ఆ మర్నాడే అతడిని అరెస్టు చేయడానికి నేరగాళ్ల అప్పగింత ఒప్పందం మేరకు అమెరికా వారెంటు కోరింది. దాదాపు ఐదేళ్లు వివిధ దశల్లో జరిపిన న్యాయపోరాటం తర్వాత అతడు విచారణను ఎదుర్కోవడానికి భారత్‌కు తీసుకొచ్చారు.మొత్తంగా ఎన్‌ఐఎ చేసిన కృషి సాహససోపేత మైనదని చెప్పాలి. ఇది ఓ అరకంగా అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను పెంచేదే. రాణ నోరు మెదిపితేనే విషయాలు, వివరాలు బయటకు వస్తాయి. అప్పుడే మనకు విజయం దక్కుతుంది.

మొదటి పేజీ తరువాయి

## భారీ కుంభకోణాలు

**హైదరాబాద్,ఏప్రిల్11 తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్‌ఎఫ్‌ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ–జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ తాకట్టు– పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు– అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు– అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ–జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## మూసీ రివర్ ఫ్రంట్ పనుల్లో వేగం పెంచండి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,ఏప్రిల్11 (తెలంగాణ వీణ):**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు– మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు– అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ను ఏర్పాటు– చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు– పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటు–లో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు– ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు– పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు– ఈ ఐలాండ్ జోన్ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్మెంట్ ఎ÷–లాన్ను దృష్టిలో పెట్టు–కొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టు–కునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.

## అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం

మొదటి పేజీ తరువాయి

**వారణాసి,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

## తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం

**న్యూఢిల్లీ,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్‌ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్‌ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్‌ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్‌ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను, అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు. అయితే రాణా అప్పగింత ప్రక్రియను యూపీఏ హయాంలో ప్రారంభించామని కాంగ్రెస్ స్పష్టం చేసింది. కానీ మోడీ విదేశాంగ విధానంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ ఇప్పుడు సమాధానం చెప్పాలి.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## బోయినపల్లి ప్రణయ్ ను సన్మానించిన తాసిల్దార్ శ్రీకాంత్, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి

**తెలంగాణ వీణ/ చేగుంట**

చేగుంట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న బోయిన్పల్లి ప్రణయ్ ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 17వ ర్యాంకు సాధించిన ప్రముఖ సంఘ సేవకుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆయన పరంజ్యోతి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, మండల సర్వే రవీందర్ రెడ్డి తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



## మహాత్మా జ్యోతి రావు పూలేకి భారతరత్న ప్రకటించాలి -ఎంఎస్ఎఫ్

**తెలంగాణ వీణ/ఓయూ:**



సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతినీ పురస్కరించుకొని ఉద్యమాలనేల ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య ముఖ్య అతిధులుగా ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగలు పాల్గొని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సోమశేఖర్ మాదిగ,కొమ్ము శేఖర్ మాదిగలు మాట్లాడుతూ...దేశంలోనీ సామాజిక అసమానతులపై పూలే దంపతుల కృషి చిరస్మరణీయం, వారి త్యాగ ఫలితంగానే దేశంలోని అట్టడుగు వర్గాల ప్రజల జీవితాలలో వెలుగు నిండింది. మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలేని తన గురువుగా ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా ప్రకటించుకున్నారు. అలాంటి మహనీయుడికి భారతరత్న ఇప్పటికీ ప్రకటించకపోవడం దురదృష్టకరం. మహాత్మ జ్యోతిరావు పూలేకి కేంద్ర ప్రభుత్వం తక్షణమే భారతరత్న ప్రకటించాలి. పూలే స్ఫూర్తితో సామాజిక రుగ్మతలపై మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ దండోరా ఉద్యమం ఎమ్మార్పీఎస్,ఎంఎస్ఎఫ్ పోరాడుతుంది. మహనీయుల స్ఫూర్తితోనే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దండోరా ఉద్యమం దేశంలోని అనేక సామాజిక సమస్యలపై పోరాడి ఫలితాలను సాధిస్తున్నదనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వీరపాకుల పరశురాం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ మాదిగ,కొమ్ము సంజీవ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడిపల్లి రఘువరన్ మాదిగ, పాపగంటి నరేష్ మాదిగ,చింత డేనియల్ మాదిగ,బాబురావు ,ప్రణయ్ మాదిగ,వినయ్ మాదిగ,సూర్య,వర్ధన్, దాసారపు సదానందం మాదిగ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యాంగ పరిరక్షణ యాత్ర పై సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్

**తెలంగాణ వీణ /చేగుంట**

రాజ్యాంగ పరిరక్షణ యాత్ర లో భాగంగా చేగుంట మండల కేంద్రంలోని ఆర్ ఎండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం నాడు ముందస్తుగా మండల కాంగ్రెస్, నాయకులు కార్యకర్తల తో సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి చేగుంట మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తలపెట్టిన జై భీమ్ జై బాపు జై సంవిధాన్, రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కార్యక్రమాన్ని మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పార్టీ బాధ్యతలు అందరి కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలదని , కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు రాజ్యాంగాన్ని అణిచివేసే విధంగా వ్యవహరించిన తీరును ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మొజామిల్, కొండి శ్రీనివాస్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, బాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్,దుబ్బాక అసెంబ్లీ యూత కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బొల్ల ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, అయిత పరంజ్యోతి, సాయికుమార్ గౌడ్, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష్,వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## అయ్యప్ప జన్మదినం సందర్బంగా 16 వ మహాపడిపూజా...

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

అంబర్ పేట్ నియోజకవర్గం లోని ప్రేంనగర్ ప్రాంతంలో అబయాంజనేయ స్వామి మందిరం సమిపంలో శుక్రవారం రోజు అయ్యప్ప మహాపడి పూజ గురుస్వామి ఆచార్య అత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి గణపతి పూజ సుబ్రహ్మణ్యం స్వామి పూజ శ్రీ మహాలక్ష్మి సామూహిక కుంకు మార్చన అయ్యప్ప స్వామి కి పంచామృతాలు తో అభిషేకం నిర్వహించారు. దానితో పాటు స్వామి వార్లని పల్లకి సేవా కార్యక్రమాలు నిర్వహించారు అదేవిదంగా శరణు గోషా భజన మండలి తులసి రామ్ గాటికార్ భజన బృందం భక్తి పాటలు, ఆర్కెస్ట్రా తో స్థానికులు భక్తి పార్వష%శీ% లో మునిగి తెలారు. ఈ కార్యక్రమం లో ప్రేంనగర్ అయ్యప్ప సేవాసమితి చురుకుగా పాల్గొని భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసారు. పూజాకార్యక్రమాల అనంతరం అల్పాహారం కార్యక్రమం లు నిర్వహించారు



## తార్నాకలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక చౌరస్తాలో బహుజనుల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని " బహుజన రక్షణ సమితి బి ఆర్ ఎస్ " వ్యవస్థాపక అధ్యక్షులు పాకాల దానియేలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న నాయకులు హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో తార్నాక నుండి మౌలాలి వెళ్ళే రోడ్డు పేరు మహాత్మా జ్యోతిరావు పూలే రోడ్డు అని పేరు పెట్టబోతున్నాం అని ప్రకటించడం అన్నారు. సీనియర్ నాయకులు సురేష్ లాల్ . బహుజన నాయకులు బుంగ రామచందర్ ఆజాద్ చంద్రశేఖర్ మరి కొందరు నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.





## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

### వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు

### త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్-వెల్లడించిన మంత్రి సీతక్క

**వరంగల్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. 60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని లాలాపేటలోని పూలే విగ్రహానికి దళిత బహుజన నాయకులు పలువురు పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గీత దయాకర్, మణెమ్మ, పరమేష్, ప్రభాకర్ కుమార్ శానం తదితరులున్నారు.



## తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం మోడీ దౌత్య విజయానికి ప్రతీక

### ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఏ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది.



# ప్రజా ప్రభుత్వ పాలనతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి


## ఎంపి ఈటెల రాజేందర్ తో కలిసి కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 11**

ప్రజా ప్రభుత్వ పాలనతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తూంకుంట మున్సిపాలిటీ అంతాయిపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ ల చేతుల మీదుగా శామీర్ పేట్ 58 మందికి, మూడు చింతలపల్లిలో 25 మందికి,

ఘట్ కేసర్ 116 మందికి, కాప్రా 36 మందికి, మేడ్చల్ 52 మందికి , మేడిపల్లిలో 102 మందికి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీ లైన్ 6 గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి దశలవారీగా అమలు చేస్తున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, వంటగ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ప్రతి నిరుపేదకు సన్న బియ్యం పంపిణీ తదితర పథకాలతో దేశంలో ఎక్కడలేని విధంగా అమలవుతున్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకున్నా, ప్రభుత్వంపై భారం పడుతున్న పథకాలను అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారాని చెప్పారు. అనంతరం మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగ అందరితో కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్రయాత్ర నర్సింగ్ కోఆర్డినేటర్ జుకంటి రాజగౌడ్

**తెలంగాణ వీణ /చేగుంట**

రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నర్సింగ్ కోఆర్డినేటర్ జుకంటి రాజాగౌడ్, అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సంపల్లి,నర్సంపల్లి తండా లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వినోద్, మండల కాంగ్రెస్ నాయకులు బాలరాజు గౌడ్,ఓబీసీ అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్,మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ తెలికామ్ బోర్డు మెంబెర్ అంజూరి రాజేష్, మండల ఫిషర్ అధ్యక్షులు సుధాకర్, సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఉస్మానియా విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజ్ మెంట్ లో బ్లిట్జ్ క్రిగ్ 2025 ను ప్రారంభించిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి..

**తెలంగాణ వీణ/ఓయూ:**



ఉస్మానియా విశ్వవిద్యాలయం: వాణిజ్య నిర్వహణ రంగంలో భవిష్యత్తు నాయకత్వాన్ని అందించే ఉద్దేశంతో ఉస్మానియా విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. బ్లిట్జ్ క్రిగ్ 2025 పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి హాజరై కీలకోపన్యాసం చేశారు. నూతన ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తన దిశగా భవిష్యత్తు మేనేజ్మెంట్ రంగంలో నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రారంభ సెషన్ లో వ్యాపార నాయకత్వం, ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తన, పరిశ్రమల స్థాపన ప్రాధాన్యతలను నొక్కి చెప్పారు. ఉద్యోగాలు చేయటం కాదని... పది మందికి ఉద్యోగాలు కల్పించే దిశగా యువత ముందడుకు వేయాలని ఓయూ ఉపకులపతి, సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అన్నారు. కృత్రిమ మేధ సహా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని కార్పొరేట్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విశిష్ట విద్యావేత్తలు, పరిశ్రమల అధినేతలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్లిట్జ్క్రిగ్లో మొదటి రోజు వ్యాపార క్విజ్లు, ఐడియా పిచింగ్ పోటీలు, బ్రాండింగ్ యుద్ధాలు, నిర్వహణ అనుకరణలతో సహా పలు పోటీలు జరిగాయి. ప్రముఖ బిజినెస్ స్కూల్స్ నుంచి 700 కంటే ఎక్కువగా విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జహంగీర్ స్వాగతోపన్యాసం చేస్తూ... విద్యా సంస్థల్లో వ్యవస్థాపక మనస్తత్వాలను వివరించారు. బ్లిట్జ్ క్రిగ్ కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని... విద్యార్థుల భవిష్యత్తు ఆలోచనల పరంపర గా అభివర్ణించారు. కార్యక్రమానికి చెందిన సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, డాక్టర్ వి. సమున్నత, సీనియర్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, ప్రొఫెసర్ స్మిత సంబ్రాని, సీనియర్ ప్రొఫెసర్ పి. వెంకటయ్య, డాక్టర్ జి. విద్యాసాగర్ రావు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.





# మహత్మ జ్యోతిరావు ఫూలే 198 వ జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 11 :**

మహత్మ జ్యోతిరావు ఫూలే 198 వ జయంతి వేడుకలు మేడ్చల్ జిల్లాలో ఘనంగా జరిగాయి. శామీర్ పేట్ లో బాబుజగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడి బిక్షపతి, నర్సింగరావు, సురేశ్, ఇస్తారీ, శ్రీనివాస్, మహేందర్, యాదగిరి, డేవిడ్, తదితరులు పాల్గొనారు. ఆల్వాల్ లో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, బీ.సీ.హక్కుల రాష్ట్ర నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షులు వంశిరాజ్ మల్లేష్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు డి.జంగయ్య యాదవ్, అల్వాల్ మండల కార్యదర్శి సహదేవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వెంకటేష్, పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించారు.





# చేగుంట మండలంలో రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ జైత్రయాత్ర

రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మల్లారెడ్డి అన్నారు. చేగుంట మండలంలోని బి కొండాపూర్, నుండి బోనాల గ్రామం వరకు ఇంటింటా జైత్రయాత్ర వివరాలను తెలియజేస్తూ కార్యకర్తలు పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ జనరల్ సెక్రటి మొజామిల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి, సంద్రుగు శ్రీకాంత్, మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, గ్రామ అధ్యక్షులు రమేష్, గోపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రమేష్ గుప్త ఉపాధ్యక్షులు సంతోష్, శ్రీకాంత్ స్వామి సంతోస్ యాదవ్ , బాస రాజు గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# విద్యుత్ అంతరాయం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 11**

శామీర్ పేట్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా 33/11కేవీ విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ రాఘవేందర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఏరియా, అంతాయిపల్లి గ్రామం, ఉప్పర్ పల్లి గ్రామం, ఎక్సలెంష కాలేజీ, శామీర్ పేట్ గ్రామం, వ్యవసాయ క్షేత్రాలు, పెద్దమ్మ కాలనీ, సెలబ్రిటీ, నల్సార్ కాలేజీ, జి బి ఎల్, ఎన్ టి ఆర్ ఓ, అగ్రికల్చర్ ఏరియా, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఏరియా లో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి వినియోగదారులు సహకరించాలని ఏఈ రాఘవేందర్ రావు కోరారు.



# పూలేకు పెన్నులతో నివాళ్లు

**తెలంగాణ వీణ/తార్నాక:**




మహనీయుల జయంతులు, వర్ధంతులకు అందరూ పూలమాలలు సమర్పించడం సర్వసాధారణం. కానీ శుక్రవారం సామాజిక పరివర్తకులైన మహాత్మా ఎం జ్యోతిరావు పూలే 199వ జయంతిని లాలాపేటలో తెలంగాణ సేవా స్థంభ్ నాయకులు వినూత్నంగా జరుపుకున్నారు. జ్యోతీరావు పూలే తన భార్య సావిత్రి బాయి పూలేను ఉపాధ్యాయురాలిగా తయారు చేసి అణగారిన వర్గాలకు ప్రధానంగా మహిళలకు విద్యను అందించి దళితుల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అందుకు గుర్తుగా పూలే విగ్రహం వద్ద పెన్నులు పెట్టి నివాళ్లు అర్పించారు. అందరికి జ్ఞానం ప్రసాదించాలనీ కోరుకుంటూ ఆ పెన్నులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సేవా స్థంభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి మహేశ్, సలహాదారు డాక్టర్ ఆంజనేయులు, నాయకులు శేఖర్, అంజి, మహిళా ఆర్గనైజర్స్ దివ్య, లక్ష్మి, లత తదితరులున్నారు.

## అడిగ్ మెట్ లో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అంబర్ పేట్ అడిక్ మెట్ లలో జ్యోతి రావు విగ్రహాలకు బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్ ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే దేశంలో బ్రాహ్మణ ఆధిపత్యాన్ని వ్యతిరేకించారని,విద్యతోనే ఈ దేశంలో మార్పు సాధ్యమైతది అని చెప్పిన మహనీయులు అన్నారు. దేశంలోనే శూద్రుల కోసం 1848 లోనే మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేశాడనిబాలికల పాఠశాలను ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి జ్యోతిబాపూలే అన్నారు.శూద్రులను బ్రాహ్మణుల యొక్క చెర నుంచి కాపాడడం.గులాంగిరి, ఈశ్వర అనే పుస్తకాలను రచించాడు. 1882లో పూలే గారు హంటర్ కమిషన్ను కలిసి అతిసూద్రులు (ఎస్సీ ఎస్టీ) శూద్రులు (బీసీ) కోసం ప్రత్యేక పాఠశాలలను నిర్మించాలని బెస్ట్ రిపోర్టును అందించాడు. 1888 లో మహాత్మా అనే బిరుదును పుణె యూనివర్సిటీ అందచేసింది.ప్రార్థన సమాజం, బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం శూద్రులు, అతిశూద్రులకు చేసింది ఏమీ లేదని బహిరంగంగా ప్రశ్నించాడు.దుర్మార్గమైన కుల వివక్ష, మత వివక్ష ఈ దేశంలో సమూలంగా భూస్థాపితం కావాలని చెప్పాడు. 1891లో సార్వజనిక్ సత్త ధర్మ పుస్తకాన్ని రచించాడులి ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు జెల్ల బిక్షపతి, రాజేష్, నాగ సాయి, శ్రీనివాస్, సుదర్శన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు-కు సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ మద్దతు కోరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలన్నారు. కుల గణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు-చేయాలన్న ఎమ్మెల్సీ కవిత ప్రతిపాదన అభినందనీయమని సీపీఎం కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని తమ నమ్మకమని తెలిపారు. కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు- చేయాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్సీ కవిత డిమాండ్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యూపిలో వర్షాలతో అతలాకుతలం

### 22మంది మృతి చెందినట్లు వెల్లడి

### సాయం ప్రకటించిన సిఎం యోగి

**లక్నో,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఘాజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటు-ంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.

# ప్రభుత్వం తక్షణమే జీవో నంబర్ 21ను రద్దు చేయాలని డిమాండ్

**తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**

**తెలంగాణ వీణ/ఓయూ:**

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో నంబర్ 21ను రద్దు చేసి అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు బేసిక్, డిఎ, హెచ్ఆర్ఎ, 3% ఇంక్రిమెంట్ తో కూడిన స్కేల్ ను అమలుచేయాలని తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీలోని భారీ ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియామకాల కోసం ఇచ్చిన జీవో 21ను రద్దు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేసే... 1270 కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీ కరించాలని డిమాండ్ చేశారు. ముప్పై ఏళ్లుగా అధ్యాపకులుగా విధులు నిర్వ హిస్తున్న తమను గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమను క్రమబద్ధీకరిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని గుర్తుచేశారు. ఉన్నత విద్యార్హతతో పాటు అనుభవం ఉన్న తమను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ ఆందోళన ను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, డాక్టర్ గంగా కిషన్, డాక్టర్ సురేష్ నాయక్, డాక్టర్ దశరథం, డాక్టర్ రమేశ్వర్ రావు, డాక్టర్ శ్రీధర్ లోదా, రేష్మారెడ్డి, డాక్టర్ మోడెమ్ రవి, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ తాలపల్లి వెంకటేష్, డాక్టర్ మహేందర్, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్, డాక్టర్ అశోక్, డాక్టర్ వాణి, డాక్టర్ హరీష్, డాక్టర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.







# నేడు నగరంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర

## గౌలిగూడ నుంచి తాడ్‌బన్ ఆంజనేయ మందిర్ వరకు ర్యాలీ

## భారీగా పోలీస్ బందోబస్తు..ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శనివారం ఘనంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నారు. హనుమత్ జయంతి శనివారం రావడంతో మరితం కోలాహలం నెలకొననుంది. ఈ శోభాయాత్ర గౌలిగూడలోని శ్రీ రామమందిరం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభమై, నగరంలోని పలు కీలక ప్రాంతాల గుండా తాడ్‌బండ్‌లోని శ్రీ హనుమాన్ మందిరం వద్ద ముగుస్తుంది. శోభాయాత్ర మార్గం పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్‌కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్‌పేట రోడ్, బైబిల్ హౌస్, సిటీ లైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్డ్ రామ్‌గోపాల్‌పేట రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపిరీయల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా సాగుతూ తాడ్‌బండ్‌లోని హనుమాన్ టెంపుల్‌కు చేరుకుంటుంది. ఈ శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసు శాఖ శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. ఈ రహదారులపై ప్రయాణించే వాహనదారులు ప్రత్యా మ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ÷-లపై ఓవర్, ప్రకాశ్ నగర్ ÷-లపై ఓవర్, పారడైజ్ ÷-లపై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకోవాలని సలహా ఇచ్చారు. ఈ శోభాయాత్రలో భక్తుల భద్రత , ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు శాఖ విస్తృత ఏర్పాట్లు-చేసింది, కాబట్టి నగరవాసులు ఈ ఆంక్షలకు సహకరించి, హనుమాన్ జయంతి వేడుకలు సాంతం సజావుగా జరిగేలా తోడ్పడాలని అధికారులు కోరుతున్నారు.

# ముంబై దాడుల నుంచి తప్పించుకున్నా

## ఆనాటి ఘటనపై పోస్ట్ చేసిన అసోం సిఎం

**గౌహతి,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

ముంబై పేలుళ్ల కేసులోప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా ను భారత్‌కు తీసుకురావడంతో నాటి భయానక పరిస్థితుల్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సైతం ఆ మారణహోమాన్ని తలచుకున్నారు. ఆ దాడినుంచి తాను తృటిలో తప్పించుకున్నట్లు చెప్పారు. 'ఉగ్రదాడులు జరిగిన రోజే తాను ముంబై తాజ్ హోటల్లో బస చేయాల్సి ఉంది. అయితే, చివరి నిమిషంలో షెడ్యూల్ మారడంతో మరో హోటల్లో దిగాను. దీంతో ఆ దాడి నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడ్డా. ఆ రోజు జరిగిన ఎన్ఎస్‌జీ ఆపరేషన్ ఇప్పటికీ నా కళ్ల ముందు మెదులుతోంది. కర్మ సిద్ధాంతం ప్రకారం దాడుల వెనక ఉన్న సూత్రధారులు ఏదో ఒకరోజు శిక్ష ఎదుర్కోక తప్పదని అప్పుడే భావించా. దాడి జరిగిన పదహారేళ్ల తర్వాత నిందితుడిని దేశంలో చూస్తుంటే న్యాయవ్యవస్థలపై మరింత విశ్వాసం పెరిగింది' అని హిమంత వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొలాబా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా నగరంలో మారణహోమాన్ని సృష్టిం చారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, ముంబై చాబాద్ హౌస్, నారిమన్ హౌస్, కామా హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులకు పాల్పడ్డారు. 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ దాడులకు అవసరమైన ప్రణాళికలు రూపొందిం చడంలో రాణా కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడిపై కేసులు నమోదయ్యాయి. ఇక దాడి జరిగిన ఏడాది తర్వాత అంటే 2009లో షికాగోలో ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఆయన అమెరికా జైలులోనే శిక్ష అనుభవించారు.

# ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహ ఏర్పాటు

## స్థలాన్ని పరిశీలించిన సిఎం తదితరులు

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు- స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.



# సబర్బన్ సేవల అభివృద్ధికి సిద్ధమైన భారతీయ రైల్వేలు

## మౌలిక సదుపాయాలు, సాంకేతికత, రైళ్ల పరంగా విప్లవాత్మక మార్పులు

**ముంబయి, ఏప్రిల్ 11, తెలంగాణ వీణ**

సబర్బన్ రైల్వే సేవలను అభివృద్ధి చేసేందుకు భారతీయ రైల్వేలు మౌలిక సదుపాయాలు, సాంకేతికత, రోలింగ్ స్టాక్ పరంగా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాయి. ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన మీడియా సమావేశంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ మరియు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ కలిసి ఈ కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ముంబయి సబర్బన్ రైల్వే నెట్‌వర్క్‌ను ఆధునీకరించడంపై వీరి దృష్టి నిలిపారు. "మెరుగైన మౌలిక సదుపాయాలు, మెరుగైన సాంకేతికత, మెరుగైన రైళ్లు" అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో, ?17,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 300 కిలోమీటర్లకు పైగా కొత్త రైల్వే మార్గాల అభివృద్ధి ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుత మార్గాల్లో రద్దీ తగ్గడం, సేవల ఫ్రీక్వెన్సీ పెరగడం, పెరుగుతున్న ప్రయాణికుల డిమాండ్‌కు సరిపోయే సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కేంద్ర మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్, సబర్బన్ రైల్వేలకు అనుగుణంగా రూపొందించిన అత్యాధునిక భద్రతా, సిగ్నలింగ్ సాంకేతికత అయిన కవచ్ 5.0 త్వరలో ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఇది రైళ్ల మధ్య ముడిపడే అంతరాయాలను తగ్గించడంతోపాటు మరిన్ని రైళ్లను సురక్షితంగా, సమర్థవంతంగా నడిపేందుకు తోడ్పడుతుంది. ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా, 238 నూతన ఎయిర్ కండిషన్డ్ సబర్బన్ రైళ్లు త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ముంబయి ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఈ రేక్‌లను ప్రత్యేకంగా రూపొందించారని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్, ముంబయి వన్ కార్డ్ త్వరలో ప్రవేశపెట్టబడుతుందని ప్రకటించారు. ఇది సబర్బన్ రైళ్లు, మెట్రో, మోనోరైలు, బీఎస్టీ బస్సుల వంటి రవాణా మార్గాల్లో ప్రయాణాన్ని ఒకే కార్డుతో సులభతరం చేస్తుంది. ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతంలో ప్రజా రవాణా మార్గాలను సమన్వయపరిచే దీర్ఘకాలిక పరిష్కారంగా ఇది పనిచేస్తుందని అన్నారు. ఈ అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కలిపి సబర్బన్ రైల్వే సేవల పరిమాణాన్ని పెంచే అవకాశం ఉంది. లక్షలాది మంది ముంబయి కారులకు ఇది రోజువారీ ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చనుంది. భారతదేశ సృజనాత్మక రంగంలో గొప్ప దశను ప్రతినిధించేలా, దేశంలోనే మొట్టమొదటి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ ముంబయిలో స్థాపించనున్నట్లు వెల్లడించారు. ఇది భారత సృజనాత్మక పరిశ్రమను ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. మీడియా సమావేశంలో, గోండియా – బల్హార్షా రైల్వే మార్గాన్ని రెట్టింపు చేయడం పై కేంద్ర క్యాబినెట్ ఇచ్చిన ఆమోదాన్ని ప్రకటించారు. రూ.4,819 కోట్లతో చేపట్టనున్న ఈ 240 కిమీ ప్రాజెక్ట్, విదర్భ – మరాఠ్వాడ ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని



మెరుగుపరచడంతో పాటు రద్దీని తగ్గిస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లతో మహారాష్ట్ర రైలు కనెక్షన్‌లను బలోపేతం చేస్తుంది. ఇంకా, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద మహారాష్ట్ర వ్యాప్తంగా 132 స్టేషన్లు పునరావాసానికి లోనవుతున్నాయి. దేశవ్యాప్తంగా 1,300 స్టేషన్లు ఈ పథకం కింద పునరుద్ధరణకు గురవుతున్నాయి. వాటిలో చాలావరకు పూర్తి దశకు చేరగా, మరికొన్నింటిలో గణనీయమైన పురోగతి నమోదైంది. ముంబయి–అహ్మదాబాద్ బుల్లెట్ రైలు, ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లు మరియు పెద్ద ఎత్తున స్టేషన్ పునరాభివృద్ధి కార్యక్రమాలు మహారాష్ట్రలో రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు రానున్నాయి. భారతీయ రైల్వేలు ఇప్పటికే రాష్ట్రంలో ?1,73,804 కోట్ల విలువైన పెట్టుబడిని పెట్టినట్లు వివరించారు.గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ మే నెలలో ప్రారంభించనున్న లివరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (%ఔూఎజుూ%)లికు సంబంధించి జరుగుతున్న సన్నాహకాలను ముఖ్యమంత్రి వివరించారు. మహారాష్ట్రను సృజనాత్మక రంగంలో గ్లోబల్ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు ఏర్పాటు అవుతోంది. అంతేకాక, ఐఆర్‌సిటిసి ద్వారా ఛత్రపతి శివాజీ మహారాజ్ మరియు గ్లోరియస్ మరాఠా టూర్ రైలును ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. భారత గౌరవ్ టూరిస్ట్ రైలు ద్వారా నిర్వహించే ఈ 10 రోజుల ప్రత్యేక టూర్‌లో, మహారాష్ట్రలోని ముఖ్యమైన సాంస్కృతిక, తీర్థయాత్ర గమ్యస్థానాలను సందర్శించే అవకాశం ఉంటుంది. మహారాష్ట్ర గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసేలా ఇది రూపొందించబడిందని వెల్లడించారు. ఈ సమగ్ర ప్రణాళికలు మహారాష్ట్ర రవాణా రంగాన్ని సమూలంగా మార్చనున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాక, రాష్ట్రాభివృద్ధిలో రైల్వేల పాత్రను మరింత బలోపేతం చేయనున్నాయి.

# విద్యతోనే ప్రగతి సాధ్యమని గుర్తించిన పూలే

## జయంతి సందర్భంగా కార్యదర్శి నివాళి

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

విద్యతోనే ప్రగతి సాధ్యమని భావించి మహాత్మా జ్యోతి బా పూలే బడుగు, బలహీన వర్గాల విద్య కు ఎంతో ప్రాధ్యానత ఇచ్చారని, ఆయన చూపిన బాట నేటికి అనుసరణీయమని మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, కొనియాడారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సంక్షేమ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ జాయింట్ సెక్రటరీ జి. తిరుపతి, డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేంద్రనగర్ బాలికల గురుకుల పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో జ్యోతి బా పూలే దంపతుల సేవలను సైదులు గారు విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన సుచించారు. మహిళల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త జ్యోతి బా పూలే అన్నారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఆయన చెప్పిన అంశాలు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. కుల వివక్షను, సమాజంలో అసమాతనలను పారదోలేందుకు విద్య ఒక్కటే మార్గమన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేసిన జ్యోతిబా పూలే బాలిక విద్య కు ప్రాధాన్యత ఇస్తూ తన భార్య సావిత్రి బా పూలే గారికి చదువు చెప్పడంతో పాటు ఆమె ద్వారా వందలాది మంది బాలికలకు విద్యను అందించారని ఆయన గుర్తుచేశారు.

# టెట్ షెడ్యూల్ విడుదల

## జూన్ 15 నుంచి

## 30 వరకు టెట్ పరీక్షలు

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష షెడ్యూల్ విడుదలైంది. జూన్ 15 నుంచి 30 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు ఏప్రిల్ 15 నుంచి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. తెలంగాణలో ఏడాదిలో రెండుసార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని గతేడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గతేడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన ప్రభుత్వం.. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 2లక్షల మందికి పైగా హాజరయ్యారు.

# బిఆర్ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

## ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

హనుమకొండలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు అనుమతులపై విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హనుమకొండలో సభకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదంటూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం విచారణ జరిగింది. ఆ సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని కోర్టుకు జీపీ తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. సభ కోసం బీఆర్ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే 17 లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా.. ఈనెల 27న హనుమకొండలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది వరకు సభ నిర్వహిస్తామని గులాబీ పార్టీ పేర్కొంది. అయితే అందుకు పోలీసుల అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఈరోజు విచారణ జరుగగా.. 17లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలంటూ విచారణను వాయిదా వేసింది.

# 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

గడచిన ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసిలో 2వేలకోట్లు పన్ను వసూళ్లు జరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3వేల కోట్లు లక్ష్యంగా నిర్దేశిరచుకున్నామని కమిషనర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసమే ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో గ్రేటర్‌లో రూ.2వేల కోట్లకుపైగా ఆస్తి పన్ను వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కమిషనర్.. ఆస్తి పన్ను విభాగంలోని అధికారులు, సిబ్బందిని సత్కరించారు. బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆస్తి పన్ను చెల్లించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఆస్తి పన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లోనే పరిష్కరించాలని నిర్ణయించాం. నగరంలో చేపట్టిన జీఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయింది. దాని వల్ల ఆస్తి పన్ను వసూళ్లు మరింత పెరగొచ్చన్నారు.

# భగ్గుమన్న బంగారం ధరలు

## మేలిమి బంగారం

## రూ.96,450కు చేరిక

**న్యూఢిల్లీ,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడికి పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.6250 పెరిగి శుక్రవారం రూ.96,450కు చేరింది. సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.96,430 స్థాయి వద్ద ట్రేడయ్యింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాము) బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇంట్రాడేలో 3,237 డాలర్లకు చేరుకుంది. దీన్ని అనుసరించి దేశీయంగా 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు ) బంగారం ధర రూ.96 వేల మార్కు దాటింది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.96 వేలు పలుకుతోంది. వెండి కిలో రూ.95,500 పలుకుతోంది. వాణిజ్య యుద్ధ భయాలతో ఏప్రిల్ 2న బంగారం ఔన్సు అంతర్జాతీయంగా 3200 డాలర్లను తాకింది. తర్వాత లాభాల స్వీకరణతో కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే, ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం కొనసాగించారు.ఈ పరిణామాలు వాణిజ్య, ఆర్థిక అనిశ్చితులకు కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడంతో పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని విశ్లేషిస్తున్నారు.

# నేడు హనుమత్ జయంతి

## కొండగట్టులో ప్రత్యేక పూజలు

**జగిత్యాల,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**



శ్రీ రాముని భక్తుడైన హనుమంతుడిని పూజిస్తూ హనుమాన్ జయంతి వేడుకలను జరుపుకుంటారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండగలలో ఒకటి ఇది.ఏప్రిల్ 12వ తేదీ శనివారం హనుమాన్ జయంతిని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడానికి భక్తులు సిద్ధం అవుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండట్టులో హనుమత్జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. దీక్షాపరులు ఇప్పటికే కొండట్టుకు చేరుకున్నారు. ఈ రోజు తన అసమానమైన శారీరక బలం, అచంచలమైన భక్తి , నిస్వార్థ సేవకు ప్రసిద్ధి చెందిన హనుమంతుడి జన్మదినోత్సవం. కేసరి అంజన దేవిల తనయుడు ఆంజనేయుడు. హనుమంతుడు కేసరి అని కూడా పిలుస్తారు. ఆంజనేయస్వామి ధైర్యం, నిస్వార్థ సేవ అంకితభావానికి ప్రతీక. మన దేశంలోని హిందువులు మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు ఈ రోజును హనుమతుండిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. ఈ రోజున భక్తులు బజరంగ బలి ఆశీర్వాదం కోసం రామలయలను, హనుమంతుడి ఆలయాలను సందర్శిస్తారు. ఉపవాసం ఉంటారు. హనుమాన్ చాలీసాను జపిస్తారు. అయితే ఈ ఆధ్యాత్మిక వేడుకను జరుపుకోవడానికి అనుసరించాల్సిన నిర్దిష్ట సంప్రదాయాలు, నిబంధనలు ఉన్నాయి. అలాగే నివారించాల్సిన పద్ధతులు కూడా ఉన్నాయి. దృక్ పంచాంగం ప్రకారం చైత్ర మాసం పౌర్ణమి తిథి శనివారం, ఏప్రిల్ 12వ తేదీ హనుమంతుడి జయంతిని పౌర్ణమి రోజు జరుపుకోనున్నారు. హిందూ మతంలో ముఖ్యమైన పంగడ కనుక చాలా మంది ఈ రోజు ఉపవాసం ఉంటారు. హనుమంతుడిని అత్యంత భక్తిశ్రద్దలతో పుజిస్తారు.

# గోశాల గోవుల మృతి ఆరోపణలు సత్యదూరం

## అత్య ప్రచారాలుగా కొట్టి పారేసిన టిటిడి

**తిరుమల,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

గోశాలలో ఇటీవల గోవులు మృతి చెందాయంటూ కొద్దిమంది సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారం వాస్తవం కాదని టిటిడి ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మృతి చెందిన గోవుల ఫొటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఫొటోలు అసలు గోశాలకు సంబంధించినవి కావు, దురుద్దేశంతో కొద్ది మంది మృతి చెందిన గోవుల ఫొటోలను టిటిడి గోశాలలో మృతి చెందినవిగా చూపించి.. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేస్తున్న ప్రచారం అని కొట్టిపారేసింది.. గోవుల చనిపోయా యంటూ చేస్తున్న ప్రచారాన్ని ఖండించిన టిటిడి, ఇలాంటి అవాస్తవ ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.. టిటిడి ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే ఈ ప్రకటన విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానం నకు చెందిన గోశాలలో గోవులు మృతిచెందాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇక, ఈ వ్యవహారంపై టిటిడి మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి.. ఆరోపణలు గుప్పించారు.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. స్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.. అయితే, ఎస్వీ గోశాలలో గోవులు మృతిచెందాయంటూ జరుగుతోన్న ప్రచారంపై స్పందించిన టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయంటూ వస్తున్న వార్తలు అవాస్తవం అని కొట్టిపారేసింది..

# నదిలో కుప్పకూలిన హెలికాప్టర్

## టెక్ కంపెనీ సిఇవో కుటుంబ మృత్యువాత

**న్యూయార్క్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

అమెరికాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. న్యూయార్క్‌లో ఓ పర్యటక హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ నదిలో కుప్పకూలిన ఘటనలో ఓ టెక్ కంపెనీ సీఈఓ, ఆయన కుటుంబం దుర్మరణం పాలయ్యింది. అమెరికా కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం ఈ ఘటన చోటు–చేసుకుంది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. జర్మనీకి చెందిన దిగ్గజ సీమెన్స్ కంపెనీ స్పెయిన్ విభాగ అధిపతి, సీఈఓ అగస్టన్ ఎస్కోబార్ తన కుటుంబంతో కలిసి న్యూయార్క్ పర్యటనకు వచ్చారు. వీరు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హడ్సన్ నది మీదుగా వెళ్తున్న సమయంలో ప్రమాదానికి గురైంది. గింగిరాలు తిరుగుతూ నదిలో తలకిందులుగా పడిపోయింది. అనంతరం మంటలు చెలరేగడంతో హెలికాప్టర్‌లో ఉన్న ఆరుగురు మృతి చెందారు. వీరిలో ఎస్కోబార్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలతో పాటు పైలట్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గురైన బెల్ 206 చాపర్‌ను న్యూయార్క్ హెలికాప్టర్ టూర్స్ విభాగం సైట్ సీయింగ్ కోసం వినియోగిస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలంలో బోట్ల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ తలకిందులుగా పూర్తిగా నీళ్లలో కూరుకుపోయిందని వెల్లడించారు. గాల్లో ఉండగానే హెలికాప్టర్‌లోని ఒక భాగం విరిగిపోయిందని అధికారులు పేర్కొన్నారు.

# మండలి అధికారిక వర్గాల సమాచారం.

## విద్యాహక్కు చట్టం అమలుపై విచారణ

**హైదరాబాద్,ఏప్రిల్11(తెలంగాణ వీణ):**

విద్యాహక్కు చట్టం అమలుపై దాఖలైన పిల్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. రాష్ట్రంలోని ప్రైవేటు– పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం అమలు చేయాలని సామాజిక కార్యకర్త తాండవ యోగేశ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆర్‌టీఈ వచ్చి 16 ఏళ్లు గడుస్తున్నా విద్యార్థులకు అందుబాటులోకి రాలేదని తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యాహక్కు చట్టం అమలులో ఉందని గుర్తుచేశారు. దీని ప్రకారం పేద విద్యార్థులకు ప్రైవేటు– పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. మరోవైపు గతేడాది అక్టోబర్‌లో విద్యాహక్కు చట్టంపై హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి దీన్ని అమల్లోకి తెస్తామని అందులో పేర్కొంది. దీని అమలుకు సంబంధించిన పురోగతిపై అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# క్రీడలు



12 శనివారం, ఏప్రిల్ 2025



## ఆర్సీబీపై రాహుల్ ఫుల్ ఫైర్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం జరిగిన మ్యాచ్?లో దిల్లీ క్యాపిటల్స్ 6వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ విజయంలో దిల్లీ ప్లేయర్ కేఎల్ రాహుల్ (93లి పరుగులు) కీలక ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. తనదైన క్లాస్ బ్యాటింగ్?తో ఆర్సీబీకి విజయాన్ని దూరం చేశాడు. అయితే గ్రౌండ్?లో ఎప్పుడూ సైలెంట్?గా ఉండే రాహుల్ తాజా మ్యాచ్? అనంతరం ఉగ్రరూపం చూపించాడు. విన్నింగ్ షాట్ బాదిన తర్వాత అతడు అగ్రెసివ్?గా సంబరాలు చేసుకున్నాడు. బ్యాట్?తో మైదానంలో సర్కిల్? గీస్తూ, 'ఇది నా హెూం గ్రౌండ్' అని అర్థం వచ్చేలా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. ఈ సమయంలో రాహుల్ ఫుల్ ఫైర్?లో కనిపించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఈ సంబరాలు ఎవరిని ఉద్దేశించి చేసుకున్నాడో అంటూ నెట్టింట చర్చ మొదలైంది. మరోవైపు 'లోకల్ బాయ్ రాహుల్' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే చిన్నస్వామి తన హెూం గ్రౌండ్? అని, ఇక్కడ ఎలా ఆడాలో తనకు బాగా తెలుసని రాహుల్ మ్యాచ్ అనంతరం చెప్పాడు. ' స్టేడియం చిన్నదే కానీ, పిచ్ మాత్రం ఛాలెంజింగ్?గా. తొలుత 20 ఓవర్లు వికెట్ కీపింగ్ చేయడం వల్ల నాకు కలిసొచ్చింది. ఇక్కడ ఎలా ఆడాలో అర్థమైంది. బంతి నెమ్మదిగా వస్తుందని అనిపించింది. మంచి ఓపెనింగ్ దక్కితే చాలని అనుకున్నా. నేను భారీ షాట్లు ఆడేందుకు ప్రయత్నిస్తే వారికి ఏది టార్గెట్ అవుతుందనేది తెలుసు. అందుకే మొదట్లో నెమ్మదిగా ఆడాల్సి వచ్చింది. నా క్యాచ్‌ను వదిలేయడం కూడా కలిసొచ్చింది. ఇది నా గ్రౌండ్. నా హెూమ్. నాకంటే ఇంకెవరికి ఇక్కడి పరిస్థితులు తెలుస్తాయి. చిన్నస్వామిలో ఆడడాన్ని ఎప్పుడూ ఆస్వాదిస్తా' అని రాహుల్ అన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఆర్సీబీ నిర్దేశించిన 164 పరుగుల టార్గెట్?ను దిల్లీ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. రాహుల్ (91), ట్రిస్టన్ స్టబ్స్ (38లి) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో 7 వికెట్లకు 163 పరుగులు చేసింది.



## రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి

చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ గా ఎంఎస్ ధోనీ నియమితులైన సంగతి తెలిసిందే. మోచేతి గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో చెన్నై అంతంతమాత్రంగానే ఆడుతోంది. అటు బౌలర్ల వైఫల్యంతోపాటు, ఇటు మిడిలార్డర్ విఫలం కావడం, వేగంగా పరుగులు సాధించలేక పోవడం ఆ జట్టుకు శాపంగా మారాయి. బ్యాటింగ్ లో రుతురాజ్ ఒక్కడే రాణిస్తున్నాడు. తాజాగా అతను కూడా దూరం కావడంతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు.. చెన్నై పరిస్థితి దీనంగా మారిపోయింది. దీంతో ఆ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ కూర్పుపై పలు సందేహాలు నెలకొంటున్నాయి. ముఖ్యంగా రుతురాజ్ ను భర్తీ చేసే ఆటగాడు ఎవరా..? అని ప్రశ్నలు ఎదురవుతున్నాయి. రుతురాజ్ గైర్హాజరీలో రాహుల్ త్రిపాఠిని తప్పనిసరిగా టాపార్డర్ లో ఆడించాల్సిన పరిస్థితిలో సీఎస్కే నిలిచింది. తొలి మూడు మ్యాచ్ ల్లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రాహుల్.. పూర్తిగా నిరాశ పర్చాడు. ఆ తర్వాత అతడిని పక్కన పెట్టారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో తనకు తుదిజట్టులో చోటు దక్కడం ఖాయంగా మారింది. ఫామ్ కోల్పోయి తంటాలు పడుతున్న రాహుల్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీఎస్కే మిడిలార్డర్లో మార్పులు, చేర్పులు కూడా అనివార్యమయ్యాయి. మరో సీనియర్ ప్లేయర్ దీపక్ హుడా ను జట్టులోకి తీసుకోని పరిస్థితి నెలకొంది. అతను కూడా ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాడు. వీరిద్దరూ కాదనుకుంటే ఢిల్లీకి చెందిన యువ ప్లేయర్ వనీశ్ బేడీ, ఆంధ్ర కుర్రాడు షేక్ రషీద్ లను ఆడించవచ్చు. రుతురాజ్ కు రీప్లేస్మెంట్ గా ఎవరినైనా తీసుకునే అవకాశముంది. మరోవైపు ఈ సీజన్లో ఐదు మ్యాచ్ లు ఆడిన చెన్నై.. నాలిగింటిలో ఓడిపోయి, ఒక్కదానిలోనే విజయం సాధించింది. మిగతా తొమ్మిది మ్యాచ్ ల్లో కనిసం ఏడు మ్యాచ్ ల్లో విజయం సాధిస్తేనే ప్లే ఆఫ్ బరిలో ఉంటుంది. ఇక రుతురాజ్ దూరం కావడంతో జట్టును నడిపే భారం ధోనీపైనే పడింది. 2008 నుంచి 2023 వరకు అప్రతిహతంగా చెన్నైని నడిపించిన ధోనీ.. జట్టుకు ఐదు టైటిల్స్ అందించాడు. ఇక గత సీజన్ నుంచి పగ్గాలు రుతురాజ్ కు అందించగా, కనీసం జట్టు ప్లే ఆఫ్స్ కు కూడా చేరలేదు. మధ్యలో కూడా ఒకసారి రవీంద్ర జడేజాను కెప్టెన్ చేయగా, అప్పుడు కూడా జట్టు అట్టడుగు స్థానంలో నిలిచింది. అప్పుడు కూడా ధోనీనే జట్టు పగ్గాలు చేపట్టాడు. ఇక కొత్త సారథిపై జట్టు కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. జట్టు క్లిష్ట పరిస్థితులో ఉన్నప్పుడు ఆదుకునేందుకు తనెప్పుడు సిద్దంగా ఉంటాడని, తాజాగా మరోసారి తన నుంచి అలాంటి స్పందన వచ్చిందని పేర్కొన్నాడు. ఏదేమైనా తలా ధోనీ కెప్టెన్ గా రాకతోనైనా సీఎస్కే పరిస్థితి మెరుగు పడుతుందని సగటు చెన్నై అభిమాని ఆశపడుతున్నాడు. ఇక శుక్రవారం డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుతో మ్యాచ్ ద్వారా రెగ్యులర్ కెప్టెన్ గా ధోనీ బరిలోకి దిగుతున్నాడు.



## విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది!!

భారత స్టార్ విరాట్ కోహ్లీకి కోపమొచ్చింది. గురువారం ఢిల్లీ క్యాపిటల్స్ తో మ్యాచ్ సందర్భంగా తను చాలా యానిమేటెడ్ గా కనిపించాడు. ఈ మ్యాచ్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుపై 6 వికెట్లతో సునాయసంగా ఢిల్లీ గెలుపొందింది. మ్యాచ్ మధ్యలో కెప్టెన్ రజత్ పతిదార్ పై అసంతృప్తితోనే కోహ్లీ ఇలా ప్రవర్తించాడని మ్యాచ్ కామెంటేటర్లుగా వ్యవహరిస్తున్న వీరేంద్ర సెహ్వాగ్, ఆకాశ్ చోప్రా వ్యాఖ్యానించారు. నిజానికి ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆర్సీబీ ఓడిపోయింది. ఆ తర్వాత ఒక దశలో పవర్ ప్లేలో డీసీని బాగా కట్టడి చేసి, మూడు వికెట్లు తీసినా.. ఆ తర్వాత పట్టు కోల్పోయి ఓటమి పాలైంది. లోకల్ ప్లేయర్ కేఎల్ రాహుల్ విధ్వంసక ఫిఫ్టీ (53 బంతుల్లో 93 నాటౌట్, 7 ఫోర్లు, 6 సిక్సర్లు)తో జట్టును ఒంటరిగా విజయతీరాలకు చేర్చాడు. ఇక జట్టు మెంటార్ దినేశ్ కార్తీక్ తో కోహ్లీ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరలైంది. దీనిపై అభిమానులు రకరకాల కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హెరెత్తిస్తున్నారు. డీసీ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఒకనొక దశలో బౌండరీ లైన్ వద్ద విరాట్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అప్పుడే అక్కడికి వచ్చిన మెంటార్ దినేశ్ కార్తీక్ తో ఏదో చర్చిస్తూ కనిపించాడు. కాస్త యానిమేటెడ్ గా మైదానం వైపు చేతులు చూపిస్తూ, ఏదో చెబుతూ కనిపించాడు. దానికి దినేశ్ అవునంటూ సమాధానమిచ్చాడు. ఆ తర్వాత ఏదో కంప్లయింట్ చేస్తున్నట్లు విరాట్ బాడీ లాంగ్వేజీ కనిపించింది. నిజానికి దినేశ్ తో అతను ఏం మాట్లాడాడో స్పష్టత లేకపోయినప్పటికీ, కెప్టెన్ రజత్ పై కాస్త అసంతృప్తితోనే చర్చి జరిపినట్లు ప్రచారం అవుతోంది. ఇక డీసీతో ఓటమిపై రజత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బ్యాటింగ్ వైఫల్యంతోనే జట్టు ఓటమిపాలైందని విమర్శించాడు. ఒక దశలో మంచి ఆరంభం లభించినా దాన్ని సద్వినియోగం చేసుకోలేదని, 80/1 నుంచి 90/4 గా మారడం ఎంతమాత్రం సరికాదని మండిపడ్డాడు. బ్యాటర్లు సరైన ఇంటెంట్ తో బ్యాటింగ్ చేయాలని సూచించాడు. బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 163 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (17 బంతుల్లో 37, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), టిమ్ డేవిడ్ (37) తో టాప్ స్కోరర్లు గా నిలిచారు. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, విప్రజ్ నిగమ్ కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనను సునాయసంగా ఢిల్లీ పూర్తి చేసింది. 17.5 ఓవర్లలో 4 వికెట్లకు 169 పరుగులు చేసి గెలుపొందింది. సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అద్భుతమైన ఫిఫ్టీ తో మ్యాచ్ విన్నింగ్స్ ఇన్నింగ్స్ ఆడాడు. బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఈ సీజన్లో నాలుగో విజయం సాధించిన రెండో జట్టుగా గుజరాత్ టైటాన్స్ సరసన నిలిచింది. మొత్తానికి పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

## రోహిత్ శర్మ నా ఫేవరేట్ ఇండియన్ క్రికెటర్

### సన్‌రైజర్స్ విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన ఫేవరేట్ ఇండియన్ క్రికెటర్ అని, సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ తెలిపాడు. రోహిత్ శర్మ బ్యాటింగ్ అంటే తనకు చాలా ఇష్టమని చెప్పాడు. అతని కెప్టెన్సీ కూడా అద్భుతమని కొనియాడాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ క్రికెట్ వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రావిస్ హెడ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ ఇంటర్వ్యూలో క్వశ్చన్ ఆన్సర్ సెషన్ నిర్వహించగా.. ట్రావిస్ హెడ్ తనదైన శైలిలో బదులిచ్చాడు.రోహిత్ శర్మ తన ఫేవరేట్ ఇండియన్ బ్యాటర్ అని చెప్పిన ట్రావిస్ హెడ్.. ఆస్ట్రేలియా జట్టులో ఉండాలని తాను కోరుకునే భారత ఆటగాడు కూడా అతనేనని తెలిపాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ కాకుండా ఇతర ఫ్రాంచైజీకి ఆడాలంటే ముంబై ఇండియన్స్‌ను ఎంచుకుంటానని చెప్పాడు. మూడు ప్రశ్నలకు సమాధానం రోహిత్ శర్మకు సంబంధించినవే చెప్పడంతో రోహిత్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ శర్మకు ట్రావిస్ హెడ్ డై హార్డ్ ఫ్యాన్ ఉన్నట్టున్నాడుగా అని కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ట్రావిస్ హెడ్ వైఫల్యం కొనసాగుతోంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన ట్రావిస్ హెడ్ ఒకే ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో 67, 47, 22, 4, 8 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు విజయవకాశాలను దెబ్బతీస్తోంది. తొలి మ్యాచ్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుసగా 4 మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లోనైనా ట్రావిస్ హెడ్ రాణించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ట్రావిస్ హెడ్‌పై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఓ అభిమాని సెల్ఫీ రిక్వెస్ట్‌ను అతను నిరాకరించడం నెట్టింట చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. సూపర్ మార్కెట్‌కు వచ్చిన ట్రావిస్ హెడ్‌ను కొందరు అభిమానులు సెల్ఫీ కావాలని కోరారు. అందుకు ట్రావిస్ హెడ్ నిరాకరించాడు. తాము సన్‌రైజర్స్ అభిమానులమని చెప్పినా వినిపించుకోలేదు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ కాగా.. ఇంత బలుపు ఏంటని ఫ్యాన్స్ మండిపడ్డారు.



## ప్రియాంష్ ఆర్యపై ప్రీతి ఎమోషనల్ ట్వీట్

పంజాబ్ కింగ్స్ యువ బ్యాట్స్‌మన్ ప్రియాంష్ ఆర్య తన అద్భుతమైన ఆటతీరుతో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారిన నేపథ్యంలో, బాలీవుడ్ నటి, %ాదీఖూ% సహ యజమాని ప్రీతి జింటా తనపై ప్రేమను, గర్వాన్ని హృదయపూర్వకంగా వ్యక్తం చేశారు. ఏప్రిల్ 8, 2025న కొత్తగా నిర్మించబడిన ముల్లాన్‌పూర్ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ప్రియాంష్ ఆర్య చెన్నై సూపర్ కింగ్స్‌పై అజేయ సెంచరీతో (42 బంతుల్లో 103 పరుగులు) చరిత్ర సృష్టించాడు. అతని పర్ఫార్మెన్స్ కేవలం అభిమానులను, జట్టును మాత్రమే కాదు, ప్రీతి జింటా వంటి యజమానులను కూడా ఆకర్షించింది.ఆ మ్యాచ్ అనంతరం, ప్రీతి జింటా %శ% (మాజీ ట్విట్టర్) ద్వారా ఒక భావోద్వేగ గమనికను పంచుకున్నారు. "నిన్న రాత్రి చాలా ప్రత్యేకంగా మారింది. మేము ఒక లెజెండ్ గర్జనను చూశాం, ఒక ప్రకాశవంతమైన నక్షత్రం జన్మించడాన్ని చూశాం!" అంటూ ఆమె మొదలుపెట్టారు. కొన్ని రోజుల క్రితం ప్రియాంష్‌ను మొదటిసారి కలిసినప్పుడు అతను సిగ్గుపడేలా, నిశ్శబ్దంగా ఉన్నాడని, మాట్లాడేందుకు కూడా ముందుకురాలేదని ఆమె చెప్పారు. అయితే మైదానంలో అతని ఆటతీరు దాని పూర్తి విరుద్ధంగా ఉండటం అద్భుతం అని ఆమె పేర్కొన్నారు. "ముందుగా మైదానంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేసి, 42 బంతుల్లో 103 పరుగులు చేయడం చాలా గొప్ప విషయం. నిన్ను చూసి ఎంతో గర్వంగా ఉంది ప్రియాంష్," అని ప్రీతి పేర్కొన్నారు. "మాటల కంటే చర్యలు ఎలా బిగ్గరగా మాట్లాడతాయో నువ్వే ఉదాహరణ. నవ్వుతూ, ప్రకాశిస్తూ ఉండి మైదానంలోనూ బయటనూ అందరికీ స్ఫూర్తిగా ఉండి," అంటూ ఆమె ఎమోషనల్ మెసేజ్‌ను ముగించారు. పంజాబ్ కింగ్స్ ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ ఎంచుకుని 219/6 భారీ స్కోరు చేసింది. ఈ స్కోరులో ప్రధాన హీరోగా నిలిచిన ప్రియాంష్ ఏడు ఫోర్లు, తొమ్మిది సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అతని ఇన్నింగ్స్ ధాటికి చెన్నై బాగా యత్నించినప్పటికీ 201/5 స్కోరుతో 18 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యింది. ఈ విజయంతో పంజాబ్ ఈ సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లలో మూడవ విజయం నమోదు చేసి, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి చేరుకుంది.ఈ మ్యాచ్ ప్రియాంష్ ఆర్యకు కేవలం ఒక గేమ్‌నే కాదు, జీవితాన్ని మార్చిన ఘట్టంగా మారింది. మైదానంలో ఓ యువ ఆటగాడు ఎలా తన ప్రతిభను ప్రపంచానికి చాటగలడో ఈ మ్యాచ్‌లో ప్రియాంష్ చేసిన పర్ఫార్మెన్స్ దానికి ప్రతీకగా నిలిచింది. ప్రీతి జింటా తన ఎమోషనల్ హార్ట్‌ఫెల్ట్ మెసేజ్‌తో ఆ అభినందనకు ఓ విలక్షణ ముద్ర వేసింది. "రోర్ ఆఫ్ ఎ లెజెండ్" అన్న మాటలు ప్రియాంష్ ఆర్య పేరిట క్రికెట్ అభిమానుల గుండెల్లో నిలిచిపోయాయి.

## ముంబయి ఆల్‌రౌండర్ కార్బిన్‌పై ఏడాది నిషేధం



ముంబయి ఇండియన్స్ ప్లేయర్?కు షాక్ తగిలింది. అతడిని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బ్యాన్ చేసింది. దీంతో ఆ ఆటగాడు పాకిస్థాన్ సూపర్ లీగ్?లో పాల్గొనలేడు. అతడిపై ఏడాది కాలం పాటు నిషేధం ఉంటుందని పీసీబీ వెల్లడించింది. సౌతాఫ్రికా ఆల్?రౌండర్ కార్బిన్ బాష్ ఇటీవల పీఎస్?ఎల్? ఫ్రాంచైజీ పెష్?వార్ జల్మీకి ఎంపికయ్యాడు. మరోవైపు ముంబయి ఇండియన్స్ ప్లేయర్ లిజార్డ్ విలియమ్స్ గాయం కారణంగా దూరం కావడం వల్ల కార్బిన్ బాష్?ను రిప్లేస్?మెంట్?గా తీసు కుంది. అయితే ఈ రెండు టోర్నీలు ఒకేసారి జరుగుతుండడం వల్ల కార్బిన్ ఐపీఎల్?కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. పీఎస్?ఎల్ నుంచి వైదొలగాలని నిర్ణయించు కున్నాడు. దీంతో తమతో చేసుకున్న ఒప్పదం ఉల్లంఘించినందుకు పీసీబీ అతడికి లీగల్ నోటీసులు పంపింది. అలాగే కార్బిన్?పై ఏడాది నిషేధం విధించింది. కాగా, ఈ సస్పెన్షన్?పై బాష్ స్పందించాడు. పీఎస్?ఎల్ నుంచి వైదొలగినందుకు అక్కడి అభిమానులకు క్షమాపణలు చెప్పాడు. '%ూూా%ను తక్కువ చేయడం నా ఉద్దేశం కాదు. ముంబయి ఇండియన్స్ బలమైన ఐపీఎల్ జట్టు మాత్రమే కాదు. ఇతర లీగ్?ల్లో కూడా ముంబయి ఫ్రాంచైజీలు ఉన్నాయి. అందుకే నా భవిష్యత్? కోసం ఈ నిర్ణయం తీసుకున్నాను. పీఎస్?ఎల్ నుంచి వైదొలగినందుకు పాక్ అభిమానులకు సారీ చెబుతున్నా. దీనికి బాధ్యత వహిస్తా. జరిమానాతోపాటు నిషేధాన్ని కూడా అంగీకరిస్తున్నా. భవిష్యత్?లో మళ్లీ పీఎస్?ఎల్?లో ఆడతానని ఆశిస్తున్నా' అని బాష్ పేర్కొన్నాడు. సాధారణంగా పీఎస్?ఎల్ ప్రతి సీజన్? ఫిబ్రవరి, మార్చి నెలలో జరగుతుంది. కానీ, పాకిస్థాన్ క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉండడం వల్ల ఏప్రిల్– మే విండోలోనే టోర్నీ నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 11న ఇది ప్రారంభం కానుంది. దీంతో ఐపీఎల్– పీఎస్?ఎల్ టోర్నీల్లో క్లాష్ ఏర్పడింది. ఈ క్రమంలోనే బాష్ పీఎస్?ఎల్? కంటే ఐపీఎల్?లో ఆడేందుకే మొగ్గు చూపాడు. అంతేకాకుండా సౌతాఫ్రికా టీ20 లీగ్?లో బాష్ ముంబయి కేప్? టౌన్? ఫ్రాంచైజీకి ప్రాకినిధ్యం వహిస్తున్నాడు.




# పూరి, ఛార్మిల చిత్రంలో టబూ

వరుస డిజాస్టర్లతో ఇబ్బంది పడుతున్న పూరి జగన్నాథ్, విజయ్ సేతుపతితో ఒక సినిమా తీస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని ఛార్మి కౌర్ నిర్మాతగా నిర్మించబోతున్నారు. ఇక ఈ సినిమాకి సంబంధించి అనేక విషయాలు తెరమీదకి వస్తూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో ఈ సినిమాలో టబూ లేదా రవినా టాండన్, ఇద్దరిలో ఒకరు కీలక పాత్రలో నటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే, ఎట్టకేలకు టబూ ఫిక్స్ అయింది. ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ, పూరి జగన్నాథ్, ఛార్మితో కలిసి టబూతో ఉన్న ఒక ఫోటోని సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. పూరి జగన్నాథ్ చెప్పిన లైన్ విని సేతుపతి బాగా ఎక్సైటెడ్ అయ్యాడని, ఎప్పుడెప్పుడు సినిమా మొదలు పెడదామా అని ఎదురు చూస్తున్నాడని అంటు-న్నారు. ఇక ఈ సినిమాలో టబూ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నట్లు-గా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాతో పూరి జగన్నాథ్ మంచి కంబ్యాక్ ఇస్తాడని ఆయన అభిమానులు ఆశిస్తున్నారు.



## నెగెటివ్ ప్రచారాలపై మండిపడ్డ త్రిష

సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. వారిది విషపూరితమైన స్వభావం అని పేర్కొన్నారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని, మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. త్రిష ఈవిధమైన పోస్టులు పెట్టడం ఇదేమీ తొలిసారి కాదు. తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే వారిపై గతంలోనూ ఆమె మండిపడ్డారు. వారి ప్రవర్తన ఏమీ బాగోలేదన్నారు. అలాంటి వారి మాటలు పట్టించుకోనని చెప్పారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంతమంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.



## కొత్తగా స్కూల్‌కు వెళుతున్నట్లుగా ఉంది

### దర్శకత్వ బాధ్యతలపై హృతిక్ రోషన్

హీరోగా విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు స్టార్ హీరో హృతిక్ రోషన్. ఇప్పుడీ హీరో దర్శకుడిగా మారనున్న విషయం తెలిసిందే. 'క్రిష్ 4'కు దర్శకత్వం వహించనున్నారు. తాజాగా దీనిపై ఓ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. ఎంతో భయంగా ఉందన్నారు. నాకు దర్శకత్వంపై మొదటినుంచి ఆసక్తి ఉంది. కానీ, ఇప్పుడు భయపడుతున్నాను. మళ్లీ కొత్తగా స్కూల్‌కు వెళ్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే ఇది నాకు పూర్తి భిన్నమైన రంగం. దర్శకుడు అంటే ఎన్నో సవాళ్లు ఉంటాయి. ఎన్నో పరిశోధనలు చేయాలి. భవిష్యత్తులో ఎందుకు దీన్ని ఎంచుకున్నానా అని కూడా అనిపిస్తుంది. ఇలాంటివి ఎన్నో ఎదుర్కోవాలి. అన్నిటికీ సిద్ధపడే దర్శకుడిగా అడుగులు వేస్తున్నా. ఎప్పుడూ మీ ప్రేమను గుర్తుంచుకుంటానని తెలిపారు.ఇక హృతిక్ ఈ సినిమాను ప్రకటించిన నాటినుంచి దీనికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో హృతిక్ త్రిపాత్రాభినయంలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. హీరో పాత్రతో పాటు విలన్‌గానూ కనిపించనున్నారట. బాలీవుడ్‌లోని అగ్ర నటీనటులు ఇందులో భాగం కానున్నారట. ప్రీతి జింటా, ప్రియాంక చోప్రా, వివేక్ ఒబెరాయ్, రేఖ ఇందులో నటించనున్నట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. అలాగే ఓ కీలక పాత్రలో నోరా ఫతేహి కనిపించనున్నట్లు- సమాచారం.

# విశ్వంభర రామరామ పాట ప్రోమో విడుదల




చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం'విశ్వంభర.' యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో అంచనాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఈ చిత్రం నుంచి తొలి గీతం 'రామ రామ'ను ఈ శనివారం విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా పోస్టర్ రిలీజ్ చేసింది. పోస్టర్‌లో చిరంజీవి చుట్టూ పిల్లలు హనుమంతుడి వేషధారణలో ఉన్నారు. అలాగే బ్యాక్‌డ్రాప్‌లో రాముడి విగ్రహం ఉంది. 'రామ రామ' పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, ఎం.ఎం.కీరవాణి స్వరపరిచారు. కాగా, ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

## మే 9ననే హరిహరవీరమల్లు విడుదల

### ర్యూమర్స్‌కు చెక్ పెట్టిన మూవీ మేకర్స్



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న సినిమా 'హరిహర వీరమల్లు'. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందుతోంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రిలీజ్ కానుంది. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిస్తున్న ఈ చిత్రం మే 9న విడుదల అవుతున్నట్లు- ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. అయితే హరిహర వీరమల్లు విడుదల ఆలస్యం కానున్నట్లు- కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. మే 9న హరిహర వీరమల్లు సినిమాను విడుదల చేయనున్నట్లు- మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. 'రీ రికార్డింగ్, డబ్బింగ్, వీఎఫ్ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మెరుపు వేగంతో పనులు దూసుకుపోతున్నాయి. ఈ వేసవికి అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందిస్తాము. మే 9న హరిహర వీరమల్లు బిగ్ స్క్రీన్‌లలో విడుదల అవుతుంది. మునుపెన్నడూ చూడని సినిమాటిక్ అనుభూతికి ప్రేక్షకులు సిద్ధంగా ఉండండి' అని మేకర్స్ ట్వీట్ చేశారు. పవన్‌కు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం రిలీజ్ చేశారు. ఈ పోస్టుతో నెట్టింట రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు.హరిహర వీరమల్లు సినిమా రెండు భాగాలుగా రానుంది. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు.

# మాస్ జాతరతో వస్తోన్న రవితేజ




వరుసగా చిత్రలు ఫెయిల్ అవుతున్నా...గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూ తన ఎనర్జీని ప్రూవ్ చేస్తూ మాస్ మహారాజా రవితేజ దూసుకెళ్తున్నారు. -టైగర్ నాగేశ్వరరావు, ఈగెల్ సినిమాల తర్వాత మిస్టర్ బచ్చన్ సినిమా ద్వారా ప్రేక్షకులను పలకరించిన రవితేజకు ఆశించిన ఫలితం మాత్రం రాలేదు. దీంతో ఎలాగైనా హిట్ కొట్టాలనే పట్టుదలతో మరో మాస్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇందులో భాగంగానే భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న 'మాస్ జాతర' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. రవితేజ కెరీర్‌లో ఇది 75వ సినిమా కావడంతో ఫ్యాన్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.సూర్యదేవర నాగవంశీతో పాటు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన శ్రీలీల హీరోయిన్‌గా మరోమారు జోడి కట్టింది. ఇద్దరి ఎనర్జీ కలిసితే స్క్రీన్ మీద పండగే అంటున్నారు ఇప్పటికే వీరిద్దరి కాంబినేషన్‌కి మంచి ఆదరణ ఉంది. ఇకపోతే తాజాగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'టూ మేరా లవర్' ను ఏప్రిల్ 14 న విడుదల చేయబోతున్నట్టు- చిత్రబృందం ప్రకటించింది. మాస్ బీట్, రవితేజ-శ్రీలీల ఎనర్జీ తో ఈ సాంగ్ సంగీత ప్రియులను ఊపేస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాటకు మాస్ ట్యూన్స్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్, పోస్టర్స్ సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అభిమానులకు ఈ 'మాస్ జాతర' పండుగలా మారనుంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written